# స్వచ్ఛ కరీంనగర్ లక్ష్యం

**బాలవికాస, చోళ మండలంతో అనుసంధానం**

**కరీంనగర్ ఎంపి బోయినిపల్లి వినోద్‌కుమార్**

-న్యూస్9బ్యూరో కరీంనగర్ : స్వచ్ఛ కరీంనగర్ లక్ష్యంగా పనిచేస్తున్నామని బాలవికాస, చోళ మండలం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినం దనీయమని కరీంనగర్ ఎంపి బోయినిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం నాడు ప్రతిమ మల్లిప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో చోళ మండలం ఫైనాన్స్ సంస్థ, ప్రముఖ స్వచ్ఛంధ సంస్థ బాల వికాస కరీంనగర్ జిల్లాలోని పలు గ్రా మాల్ని దత్తత తీసుకొని 97లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి హజరైన ఎంపి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ చోళ మండలం తెలంగాణలోనే పేరెన్నికగన్న బాలవికాసలు కరీంనగర్






స్వచ్ఛభారత్ కోసం ముందుకు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. చోళ మండలం కంపెనీ లాబేపేక్షతో కాకుండా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించి స్ఫూర్తి దాయకంగా నిలిచిందని ఎంపి కొనియాడారు. బాలవికాస్ సైతం ఎన్నో పథకాలను సమర్థవంతంగా నిర్వహించి ఆదర్శంగా నిలిచిందన్నా రు. స్వచ్ఛ కరీంనగర్ కోసం తాము చేస్తున్న ప్రయత్నానికి ఈ రెండు సంస్థలు ముందుకు రావడం ఆనందంగా వుందన్నారు. టీ ప్రభుత్వం సైతం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని ఆయన చెప్పారు. కరీంనగర్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసే ఈ టాయిలెట్ ఒక కొత్త ఒరవడికి నాంది పలుకుతుందని ఎంపి వినో ద్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బాలవికాస ఎక్స్‌క్యూ టీవ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి,చోళమండలం అగ్రి రూరల్ హెడ్ కన్నన్, జడ్పీ చైర్మెన్ తుల ఉమ, ప్రోగ్రామ్ మేనేజర్ లత, ప్రొగ్రాం ఆఫీసర్ మంజుల, ఎన్జీవో సంస్థలకు కన్సల్టెంట్ హేమంత్‌కుమార్ పామరిలు పాల్గోన్నారు.